


భారత దేశ ఔన్నత్య ఆశలకు ప్రతిరూపం జాతీయ జెండా


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd





చట్టసభల్లో వాటా కోసం కొనసాగుతున్న బిసి మహా పాదయాత్ర


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 71 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- ఆదివారం 10 మార్చి 2024


# హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ



- మెట్రో విస్తరణపై కేంద్రానికి ఫిర్యాదులు తగవు
- బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు కొందరు అడ్డుపడు తున్నారని, అలాంటి వారికి నగర బహిష్కరణ తప్పదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బైరామల్‌గూడ జంక్షన్‌లో రూ.148.05 కోట్లతో నిర్మించిన లెవల్ -2 ఫ్లైవర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిన్న శంకుస్థాపన చేసిన పాతబస్తీ మెట్రోను ఆపాలని ఎవరో ఢిల్లీకి లేఖ రాశారంట. అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తున్న వారికి నగర బహిష్కరణ తప్పదు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న అన్ని మున్సిపాలిటీలను హెచ్‌ఎండీఏ పరిధిలోకి తెస్తాం. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును విస్తరిస్తాం. భవిష్యత్‌లో నిర్మించే రీజినల్ రింగ్‌రోడ్డుతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తా మని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే... నన్ను మల్కాజిగిరి ఎంపీగా ప్రజలు 30 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించారు. మీరు ఎంపీ గా గెలిపిస్తే పీసీసీ అధ్యక్షుడిని అయ్యా. ఆ తర్వాత సీఎం అయ్యా. ఇదంతా మీ అభిమానం. మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోను. హైదరాబాద్‌కు మెట్రో తెచ్చింది కాంగ్రెస్. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ కు మెట్రో విస్తరిస్తాం. నాగోల్ టూ ఎల్బీ నగర్ అక్కడి నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు అక్కడ నుంచి ఎయిర్ పోర్ట్‌కు మెట్రో విస్తరిస్తాం. 354 కిలో మీటర్ల మేర ఆర్‌ఆర్‌ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు రాబోతుంది. మెగా మాస్టర్ ప్లాన్ 2050 తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తాం' అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్

వివరాలు 2లో

# 70 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా...

- అభివృద్ధి కోసమే నా నిరంతర తపన
- ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం
- సేలా టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ




**ఈటానగర్,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల్లో విజయం కోసం కాదు.. ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా శనివారం అరుణాచల్ ప్రదేశ్ కు చేరుకున్న ప్రధాని.. ఈటానగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నార్త్ ఈస్ట్ లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. మోడీ గ్యారంటీ అంటే ఏంటో అరుణాచల్ వస్తే తెలుస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు ఈశాన్య ప్రాంతంలో దాదాపు 10వేల కిలోమీటర్ల

వివరాలు 2లో

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయం
- జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు
- కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం
- 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం
- మహాలక్ష్మి పథకంలో 3 నెలల్లో 25కోట్ల మహిళల జర్నీ
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. అయితే 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరు తుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృత జ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఒరిఎంటేషన్ వైపుగా వెళ్తున్నామన్నారు. రిటైర్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి

వివరాలు 2లో



# ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు : కేటీఆర్

**సిరిసిల్ల జిల్లా,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్రంలో కరువు కనిపిస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కార్యకర్తల సమన్వయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు ఓటు వేయనందుకు బాధపడుతున్నామని రైతులు చెబుతున్నారని తెలిపారు.కాళేశ్వరంపై కావాలనే కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. 83 పిల్లర్లలో 3 పిల్లర్లను కాంగ్రెస్ ప్రభుత్వం రిపేర్ చేయలేకపోతుందని విమర్శించారు. కేసీఆర్ అధికారంలో ఉంటే తెలంగాణ ఇలాగే ఉండేదా అని ప్రశ్నించారు. వెంటనే మేడిగడ్డ రిపేర్ చేసి రైతులకు నీళ్లు ఇస్తుండే అని అభిప్రాయపడ్డారు. అబద్ధాలు చెప్పి ఎన్నికల ముందు ప్రజలను రెచ్చగొట్టాడని తెలిపారు. అసలు ముఖ్యమంత్రిలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడా? అని విమర్శించారు. రేవంత్ రెడ్డి భాష చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డికి రైతుల మీద ప్రేమ లేదని అన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే.. ఇప్పటికే మేడిగడ్డ రిపేర్ అయ్యేదని అన్నారు. రాజకీయాలు పక్కన బెట్టి రేవంత్ రెడ్డి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని వాళ్లు కూడా అసలు ఊహించలేదని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ముందు నోటికొచ్చిన హామీలు ఇచ్చారని విమర్శించారు. 420 హామీలు ఇచ్చి.. 6 గ్యారెంటీలే అని చెబు తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు బంగారం కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయనందుకు బాధపడుతున్నామని రైతులే చెబుతున్నారని అన్నారు.మతం పేరుతో రెచ్చగొట్టడం తప్ప బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కు ఏం చేత కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎంపీగా ఎన్నికైన బండి సంజయ్.. పార్లమెంటులో హాజరు కాదని విమర్శించారు. బండి సంజయ్ ప్రజల సమస్యలను పార్లమెంటులో వినిపించలేదని అన్నారు. ఎందుక ంటే పార్లమెంటులో మాట్లాడాలి అంటే హిందీ, ఇంగ్లీష్ రావాలి.. కానీ బండి సంజయ్‌కు ఆ భాషలు రావని అన్నారు. కరీంనగర్ ఎంపీగా ఎన్నికైన బండి సంజయ్ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శిం చారు. కరీంనగర్ కోసం కొట్లాడే నాయకుడు ప్రజల కోసం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.



# ఢిల్లీ ఘటనపై అసదుద్దీన్ ఆందోళన

**హైదరాబాద్,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం వ్యక్తిని కాలితో తన్ని దాడికి పాల్పడిన పోలీసు తీరుపై ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసి ఆందోళన వ్యక్తం చేశారు. ఇస్లాం పట్ల ఇంత విద్వేశాలను నూరిపోసిందెవరని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలోని ఇందర్‌లో జరిగిన ఈ ఘటన కలిచివేసిందని, ముస్లింలపై ఎంత గౌరవం ఉందో దీన్నిబట్టి స్పష్టమవుతోందని

వివరాలు 2లో

# వ్యవసాయ భూములకే రైతుబంధు అమలు

- కొండలు,గుట్టలకు ఇచ్చేది లేదన్న భట్టి
- 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకం




**హైదరాబాద్,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇకనుంచి వ్యవసాయం చేసుకునే వారికి మాత్రమే రైతుబంధును అందిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. పడావు బూములకు, కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. గతంలో రైతుబంధును భారాస ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని, తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని

వివరాలు 2లో

# 70 ఏళ్లలో చేయలేని పనులు పదేళ్లలో చేశా...

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ రహదారిని నిర్మించారని.. కాని, మేము10 ఏళ్లలోనే ఈశాన్య ప్రాంతంలో 6వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారిని నిర్మించామని చెప్పారు. కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో చేయలేని పనులను తాను 10 ఏళ్లలో చేశామన్నారు. సరిహద్దు గ్రామాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. నార్త్ ఈస్ట్ లో రూ.55వేల కోట్ల విలువైన పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ 400 స్థానాల్లో గెలుస్తుందని.. మూడోసారి కూడా తమదే అధికారమని ప్రధాని అన్నారు.ఈశాన్య రాష్ట్రాల్లో రూ.55,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని 35 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లు లభించాయని చెప్పారు. దీంతోపాటు అరుణాచల్, త్రిపురలో వేలాది కుటుంబాలు నీటి కనెక్షన్లు పొందాయని అన్నారు. దీంతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీకి సంబంధించిన అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు జరిగాయని వెల్లడించారు. ప్రారంభించిన వాటిలో సెలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (13000 అడుగులు) ప్రాంతంలో నిర్మించిన పొడవైన సొరంగం ఉంది. ఇది అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమింగ్, తవాంగ్ జిల్లాలను కలుపుతుంది. చేరుకోవడానికి ఇదే ఏకైక మార్గం కావడం విశేషం. అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండూ ప్రధాని మోదీకి బహుమతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇండియా–చైనా సరిహద్దులోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్ ను శనివారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్‌లో నిర్వహించిన 'వికసిత్ భారత్– వికసిత్ నార్త్ ఈస్ట్' కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఇది గుర్తింపు పొందింది. సేలా టన్నెల్‌ను సముద్ర మట్టానికి 13వేల అడుగుల ఎత్తులో పర్వతాల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా–చారిదౌర్–తవాంగ్ రహదారిలో అనుసంధానం కోల్పోకుండా ఉండే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. సరిహద్దు రహదారుల సంస్థ ఈ రెండు వరుసల టన్నెల్‌ను నిర్మించింది. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్–1 సింగిల్ ట్యూబ్‌తో 1,003 మీటర్ల పొడవుండగా.. టన్నెల్–2 రెండు సొరంగమార్గాలతో 1,595 మీటర్ల పొడవు కలిగి ఉంది. రెండింటిని కలిపే రోడ్డు పొడవు 1200 మీటర్లు. టన్నెల్–2 సొరంగమార్గాల్లో ఒకటి సాధారణ ట్రాఫిక్‌కు, మరొకటి ఎమ్జ్గం÷న్సీ సర్వీసులకు కేటాయించారు. పర్వతాల మధ్య సేలా పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఉండదు. భారత్–చైనా సరిహద్దులో ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయినా ఆయుధాలు, బలగాలను వేగంగా తరలించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. సరిహద్దు ప్రాంత ప్రజలకు సామాజిక–ఆర్థిక ప్రయోజనాన్ని చేకూర్చనుంది. దీంతో తవాంగ్–దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. 90 నిమిషాల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఈ టన్నెల్ మెరుగైన భద్రతా సామర్థ్యాన్ని కలిగి ఉంది. వెంటిలేషన్ వ్యవస్థలు, లైటింగ్, అగ్నిమాపక పరికరాలు వంటి అధునాతన సదుపాయాలను సొరంగాల్లో ఏర్పాటు చేశారు. 2019 ఫిబ్రవరి 9న ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీనికోసం ప్రభుత్వం రూ.825 కోట్లు వెచ్చించింది.అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ చైనా సరిహద్దుల్లో ఉంటుంది. ఈ సొరంగమార్గంతో అత్యవసర పరిస్థితుల్లో భారత దళాలు త్వరితంగా సరిహద్దులకు చేరుకునే అవకాశం కలిగింది. చైనా సరిహద్దులు ఎత్తుగా ఉండటంతో డ్రాగన్ బలగాలు సులభంగా భారత దళాల కదలికలను కనిపెట్టగలవు. అయితే సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో వారికి ఆ అవకాశం మూసుకుపోయింది.

# భారత దేశ ఔన్నత్య ఆశలకు ప్రతిరూపం జాతీయ జెండా

**- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రామడుగు, మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా రామడుగు గోపాల్ రావు పేటలో అతిపెద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూభారతదేశ ఔన్నత్యం ఆశయాలు ఆదర్శాలకు ప్రతిరూపమే ఈ జాతీయ జెండా అని కరీంనగర్ ఎంపీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అన్నారు.మండలంలోనిగోపాలరావు పేట నేచర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 56 ఫీట్ల అది గ్రామీణ ప్రాంత అతిపెద్ద జాతీయ జెండాను ఆయన స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత జాతి స్వాతంత్ర్యానికి గుర్తింపు ఈ జెండా అనిఎన్నో మహత్తర ఆశయాల సంకేతంగా ఏర్పడిన ఈ త్రివర్ణ పతాకం 77 ఏళ్లుగా స్వతంత్ర్య భరత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతూ రెపరెపలాడుతోందని అన్నారు. ఈ జెండాను చూస్తే గాంధీ, బోస్, భగత్ సింగ్, సావర్కర్ వంట. స్వతంత్ర సాధన కోసం ఉద్యమించిన నేతల త్యాగం గుర్తొస్తుందని అన్నారు. ఈ ముప్వెన్నెల జెండా రూపొందించిన పింగళ వెంకయ్య మన తెలంగాణ వాడు కావడం గర్వకారణం అని అన్నారు.ఎవరెస్ట్ ఎక్కినా.. చంద్ర మండలంపై అడుగు పెట్టినా.. అంతర్జాతీయ స్థాయిలో ఆటల్లో రాణించినా.. ఇలా విజయం సాధించిన ప్రతి సందర్భంలో కళ్ల ముందు కనిపించేది దేశపు జెండాయే. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే జాతీయ పతాకను ఎగరేయకపోతే ఆ విజయానికి విలువే ఉండదని బలంగా విశ్వసిస్తారని ఆ త్రివర్ణ పతాకం అంతెత్తునరెపరెపలాడుతుంటే...ఏదో తెలియని భావోద్వేగం కలుగుతుంది అన్నారు.. ముఖ్యంగా.. బానిసత్వాన్ని ఎదిరించి గెలిచిన భారత్ లాంటి దేశాల్లో జాతీయ జెండాకున్న ప్రాధాన్యత వెలకట్టలేనిది.భారతదేశ జాతీయ పతాకం గొప్పతనం ఇప్పుడు మరింత రెట్టింపైంది. మన జెండా పవర్ ఏంటో రష్యా..ఉక్రెయిన్ యుద్ధం నిరూపించింది. ఆ యుద్ధంతో ఆయా దేశాల్లో నివసించే విదేశీ పౌరులంతా తమ తమ దేశాలకు ఎట్లా వెళ్లాలో తెలియక అల్లాడుతుంటే... ఉక్రెయిన్ లో నివసించే తమ దేశ పౌరులను పంపించాలని ఆయా దేశాలు మొత్తుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కానీ ఆ టైంలో మన ప్రధాని అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ ప్రధానులతో మాట్లాడి ఒప్పించి ప్రత్యేక విమానాన్ని పంపించి ఉక్రెయిన్ లో ఉన్న మన పౌరులందరినీ సురక్షితంగా తీసుకురాగలిగారు. ఇతర దేశాల పౌరులు సైతం మన జెండా చేతపట్టి అక్కడింది సురక్షితంగా బయటపడ్డారు. ఏ దేశ జాతీయ జెండాకు ఎక్కువ గౌరవమిస్తారో తెలుసా.... ఏ దేశంలోప్రజాస్వామ్యం ఫరిఢవిల్లుతుందో, ఏ దేశంలో ఆర్థిక ప్రగతి వేగం పుంజుకుంటుందో, ఏ దేశంలో సమానత్వంవెల్లివిరుస్తుందో ఆ దేశ జెండాను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది... ఆర్థిక ప్రగతిలో 10వ స్థానంలో ఉన్న భారత్ నేడు 5వ స్థానానికి చేరుకుంది. ప్రపంచ దేశాలన్నీ గర్వపడేలా అత్యున్నత ప్రజాస్వామ్య పాలన మన దేశంలోనే కొనసాగుతోంది. మన పక్కనే ఉన్న పాకిస్తాన్ కు కూడా మనతోపాటే స్వాతంత్ర్యం వచ్చింది. ఆ దేశానికి జాతీయ జెండా ఉంది. కానీ ఆ దేశాన్ని, ఆ దేశ జెండాను ప్రపంచ దేశాలు గౌరవిస్తున్నాయా? లేదు.. ఎందుకంటే ఆ దేశంలో అసలు ప్రజాస్వామ్యమే లేదు. ఆ దేశంలో హిందువులు బతకగలరా?.. లేదు. ఆ దేశంలో మహిళలకు స్వేచ్ఛ ఉందా? లేదు... పేరుకే ప్రజాస్వామ్యం కానీ... అంతా మిలటరీ చెప్పినట్లు పాలన కొనసాగాల్సిందే. లేకుంటే ప్రధాని అయినా దేశాధ్యక్షుడినైనా జైల్లో వేస్తారు.. లేదా ఆ దేశం వదలి పారిపోతారు... జనరిక్ ఔషధాల తయారీలో ప్రపంచంలోనే నెంబర్ వన్ గా భారత్ ను నిలిపారని. ప్రపంచ డిమాండ్‌లో 50శాతానికిపైగా భారత్ వ్యాక్సిన్లు తయారు చేస్తోందని కరోనా వ్యాక్సిన్ ను ప్రపంచానికి అందించి ప్రాణాలను కాపాడారని కొనియాడారు సిమెంట్, బొగ్గు, ఉక్కు ఉత్పత్తిలోనే ప్రపంచంలోనే భారత్ నెంబర్ 2గా , విద్యుత్ ఉత్పత్తిలో నెంబర్ 3గా నిలిపారని మరో ఐదేళ్లలో ప్రపంచంలోనే భారత్ ఆర్థిక ప్రగతిలో 3వ స్థానానికి చేర్చబోతున్నార చర్చ పోతుందని , 2047 నాటికి నెంబర్ వన్ చేసే దిశగా మోడీ పాలన కొనసాగుతోందనిఆశ భావం వ్యక్తం చేశారు... ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన జాతీయత భావను స్ఫూర్తి నింపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అన్ని మతాలను కులాలను అవసర పట్టి ఏర్పడిన జాతీయజెండాను హృదయపూర్వకంగా గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.. కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షుడు కాసారపు పరశు రాములు మాజీ ఎమ్మెల్యే బోడేగె శోభ మాజీ సర్పంచ్ కరసత్య ప్రసన్న వెంకటరామిరెడ్డిఎడవెల్లి నరేందర్ రెడ్డి ఎడవల్లి కరుణశ్రీ నరసింహారెడ్డియువజన సంఘం జాతీయ అవార్డు గ్రహీత అలువాల విష్ణు బొమ్మెర వేణి తిరుపతి పంజాల శ్రీనివాస్ గౌడ్ రేణిగుంట బాపురాజ్ నేరెళ్ల అంజయ్య సత్తమ్మ, ప్రగతి స్కూల్ అక్షర హై స్కూల్ ఆల్ ఫోర్స్ హై స్కూల్ విద్యార్థులు మైపాల్ రెడ్డిబిజెపి సీనియర్ నాయకులు మేకల ప్రభాకర్ యాదవ్ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూములకే రైతుబంధు అమలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను మహాలక్ష్మిగానే భావించి గౌరవిస్తున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభించనున్నాం. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి వారికి అవకాశం కల్పిస్తాం. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి వారంలో జీతాలు ఇవ్వలేదు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ మార్చి 1న జీతాలు ఇచ్చాం' అని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో యాసంగి రైతుబంధు 4 నెలలలోపు కంటే తక్కువ సమయంలో ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. గతంలో రైతుబంధును బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా రైతులకు రైతుబంధు అందకుంటే ఈ నెలఖారులోపు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. ఈనెల 12న మహిళలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.సూక్ష్మ, చిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్న మంత్రి.. తాము మార్చి 1 వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చామని చెప్పుకొచ్చారు. 11న ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇళ్లను శాంక్షన్ చేస్తామని స్పష్టం చేశారు.

# ఖరారైన సిఎం భద్రాచలం పర్యటన

**- అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**భద్రాచాలం,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భద్రాచలం టూర్ ఖరారైంది. సీఎం టూర్, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, ఎస్పీ రోహిత్, జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..11వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి భద్రాచలంలో పర్యటించనున్నారని తెలిపారు. ఉదయం ముందుగా సీఎం రేవంత్ భద్రాచల సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారు. ఆ తరువాత భోజనం ఉంటుంది. భోజనం అనంతరం మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగిస్తారు.



## హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని ఆయన కోరారు.వంతెన ప్రారంభంతో బైరామల్‌గూడ కూడలి సిగ్నల్ ఫ్రీగా మారింది. శంషాబాద్ విమానాశ్రయం, ఒవైసీ ఆసుపత్రి వైపు నుంచి నాగార్జునసాగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు ఈ పైవంతెన ఉపయోగపడుతుంది. కూడలిలో ఈ వంతెన 'వై' ఆకారంలో విడిపోతుంది. ఎడమ వైపు వెళ్తే చింతలకుంట చెక్‌పోస్టు రోడ్డుకు, కుడి వైపు వెళ్తే బీఎన్‌రెడ్డినగర్ రోడ్డుకు కలుస్తాయి. ఇదే కూడలిలో ప్రస్తుతం రెండు లూప్‌లు నిర్మాణంలో ఉండగా.. పైవంతెన శనివారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులుప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడపుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు. ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు' అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పెండింగ్‌లో రూ.280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు. కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళ్తున్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ.418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతు న్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుంద న్నారు. ఇకపోతే ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవా దాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరు తుందన్నా రు. భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుం దన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపా లని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయ న్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నా రని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.

## ఢిల్లీ ఘటనపై అసదుద్దీన్ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

ఆయనన్నారు. బాధితుడు ఏ కుటుంబానికి చెందిన వాడో ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి సమాధానం చెప్పాలని ఓవైసి డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఓవైసి ఈ సందర్భంగా విలేకరులతో మాట్లా డుతూ ఢిల్లీ ఘటనపై తీవ్రంగా స్పందించారు. నమాజీలను తన్నుతున్న పోలీసును సస్పెండ్ చేశారు.కానీ ముస్లింల పట్ల ఇలా ప్రవర్తించడం ఇప్పుడు సమాజంలోని మెజారిటీ వర్గానికి గర్వకారణంగా ఉందా అని ఒవైసి ప్రశ్నించారు. పోలీసు ధైర్యానికి కారణమేమిటని ఆయన ప్రశ్నించారు. బహుశా బిజెపి అతన్ని తమ అభ్యర్థిగా కూడా చేయవచ్చని అసదుద్దీన్ ఎద్దేవా చేశారు. గుర్గావ్‌లో పోలీసుల అనుమతితో ఖాళీ ప్లాట్‌లో ముస్లింలు నమాజ్ చేస్తారని, అయితే సంఘీలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయనన్నారు. చాలా మంది మతపరమైన, మతం లేని వ్యక్తులు సాంస్కృతిక ప్రయోజనాల కోసం వీధులను ఉపయోగిస్తున్నారని, అయితే ఇస్లాం పట్ల ద్వేషం ఇప్పుడు సర్వసాధారణంగా మారినందున ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఓవైసి బిజెపిపై విరుచుకు పడ్డారు. ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ టికెట్ దొమ్మటి సాంబయ్యకే ఇవ్వాలి

**- భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం**

**- పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్ మాదాసి శ్రీధర్**

**ఆత్మకూర్, మార్చి 09 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన కృషివలడు దొమ్మటి సాంబయ్య కే వరంగల్ ఎంపీ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్, కేయూ జేఏసీ నాయకులు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషిచేసి ఎమ్మెల్యేల



గెలుపు కోసం కీలక పాత్ర పోషించిన వ్యక్తి దొమ్మటి సాంబయ్య అని అన్నారు. గత 10 సంవత్సరాల నుంచి పార్టీ కోసం ఏలాంటి పదవులు లేకున్నా కూడా గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీ కోసం అన్ని వదులుకొని పనిచేసిన దొమ్మటి సాంబయ్య కే వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని, ప్రభుత్వాన్ని కోరారు. దొమ్మటి సాంబయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకొని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని అన్నారు. ఏ సమావేశంలో నియోజకవర్గ యూత్ కార్యదర్శి పోలేపాక వినోద్,అక్కంపేట యూత్ అధ్యక్షులు సిలువేరు రాజు, మండల యూత్ నాయకులు మాదాసి అనిల్ కుమార్,వార్డు సభ్యులు సిలువేరు ప్రసంగి,యూత్ నాయకులు మంద ప్రవీణ్, సీనియర్ సిలువేరు రవి,స్వామి,మొండయ్య, సారయ్య, ఎలీషా, సదానందం, మల్లేష్,రవి,ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నయీం నగర్ పెద్ద మోరి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి





**హనుమకొండ జిల్లా స్టాపర్, మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా నయీమ్ నగర్ లోని పెద్ద మోరి పనులకు ఇటీవల వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నాలా పనులను పరిశీలించి, నాలా విస్తీర్ణం సైడ్ వాల్స్, పెద్ద మోరి బ్రిడ్జ్ విస్తీర్ణం పైపు లైన్ ఏర్పాటు వీలు అయినంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను హెచ్చరించారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో నయీమ్ నగర్ ప్రాంత ప్రజలు వరదలతో ముంపుకు గురై ఎన్నో బాధలు అవస్థలు ఆస్తి నష్టాలు ప్రాణ నష్టాలు ఎదుర్కొన్నారని, మరోసారి వర్షాకాలంలో ఎలాంటి నీటి ఇబ్బందులు, వరద ముప్పు అవస్థలు ఉండకూడదు అని, ఆ దిశగా వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.లు, ఏ.ఈ లు పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, నల్ల సత్యనారాయణ, పల్లె రాహుల్ రెడ్డి, మొహమ్మద్ ముస్తాక్ నేహాళ్, కొండుక ప్రదీప్ కుమార్, తడక సుమన్. బాలు నాయక్, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవుతున్న నాయకులు...

**- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్... - ఏదో ఒక వర్గంలో పనిచేసిన నేతలే కావడం విశేషం - హస్తం గూటికి రెడ్డి వర్గం డోర్నకల్ బీఆర్ఎస్‌లో పొలిటికల్ ప్రకంపనలు**

**మరిపెడ, మార్చి 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ డోర్నకల్ బీఆర్ ఎస్ పార్టీలో పొలిటికల్ ప్రకంపనలు రేకెత్తుతున్నాయి. నియోజకవర్గంలో బి. ఆర్. ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది లీడర్లు గులాబీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.ఈ మేరకు మూకుమ్మడి బీఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవాలని రహస్య భేటీలో నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం గ్రామానికి సమీపంలోని ఓ మామిడి తోటలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది ప్రజా ప్రతినిధులు, నేతలు సమావేశం కావడం గమనార్హం.ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్‌రావులకు చెందిన ఏదో ఒక వర్గంలో పనిచేసిన నేతలే కావడం విశేషం.

### ఈ నెల 15న కండువా మార్పు..!

మరిపెడ మండలం పురుషోత్తమయి గూడెంలోని నరేష్ రెడ్డికి



చెందిన మామిడి తోటలో శనివారం మధ్యాహ్నం బీఆర్ ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు, నాయకులు సుమారు 150 మంది రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కీలక నేత ఇచ్చిన హామీలను ఈ రహస్య సమావేశంలో చర్చించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈనెల 15న లేదా ఈ నెలలోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరుదామని నిర్ణయించుకున్నట్లు సమాచారం. బీఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహుల పేట ఎంపీపీ టేకుల యాదిరెడ్డి, ఓఎస్.డి మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, చిన్నగూడూరు జడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి, సత్యవతి వర్గం నుంచి కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీలు, ఎంపీటీసీల తో పాటు మాజీ సర్పంచులు, రెడ్డి నాయకులు భారీ బలగంతో త్వరలో హస్తం తీర్థం పుచ్చుకోనున్నట్టు సమాచారం.




### చక్రం తిప్పిన వెన్నం, వేం..!

డోర్నకల్ నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ కీలక నేతలు కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేసేలా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత వెన్నం శ్రీకాంత్ రెడ్డి చక్రం తిప్పినట్లుగా తెలుస్తోంది. మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పూర్తి ఆధిపత్యాన్ని కొనసాగించేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో రెండు నియోజకవర్గాల్లో తమకు అనుకూలమైన పరిస్థితులను క్రియేట్ చేస్తున్నట్లు సమాచారం. పార్టీ మారేందుకు సిద్ధపడిన వారిలో ఒక్కోరు ఒక్కో కారణంతో అసమ్మతిని వ్యక్తం చేయడమే కాకుండా.. కాంగ్రెస్‌తోనే తమకు రాజకీయ భవిష్యత్ ఉంటుందని ఈ రహస్య భేటీలో కుండబద్ధలు కొట్టినట్లుగా తెలుస్తోంది.

## సోమిడి సోమేశ్వరస్వామి దేవాలయమునకు సొంత నిధులతో సుందరీకరణ

**- 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్**





**హనుమకొండ జిల్లా స్టాపర్,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం, 62వ డివిజన్ సోమిడి శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు స్థానికులకు ఇచ్చిన మాట ప్రకారం దేవాలయం చుట్టూ కాంపౌండ్, లోపల మార్బుల్ స్టోన్ (బండ) పనుల సుందరీకరణ కు శనివారం జక్కుల రవీందర్ యాదవ్ దంపతులు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ శర్మ, వేణుశర్మ, మాజీ కౌన్సిలర్ చుంచు చంద్రయ్య, సుంచు రాములు, చుంచు శ్రీహరి, మాచర్ల జయకర్, నీలక్క, సుంచు సుధాకర్, సుంచు అశోక్, రాజు, బైరబోయిన రమేష్, రావుల గురుమూర్తి, సుంచు రామ్మూర్తి, సాయి, స్థానికులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో వాటా కోసం కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్ర

**- ఊరూరులో స్వాగతం పలుకుతున్న సామాజిక, ప్రగతిశీల సంఘాల నాయకులు - తొమ్మిదవ రోజు భువనగిరికి చేరుకున్న బి.సి పాదయాత్ర - బెల్లి లలితక్కకు నివాళులు అర్పించిన జాక్ నాయకులు**







**ఘట్కేసర్,మార్చి 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టసభల్లో బిసి వాటా సాధన కోసం కొనసాగుతున్న ఏడవ రోజు పాదయాత్ర తెలంగాణ ఎం.బి.సి మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఎఐసిసి నాయకులు కేతురి వెంకటేష్, ఎం.బి.సి, సంచార జాతుల సమాఖ్య నాయకులు పాండు వంశరాజుల, జల్సావంత్ గిరి మందుల, సినీ హీరో, నవ సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పంజాల జైహింద్ గౌడ్ లు ఘన స్వాగతం పలికి పాదయాత్రను ఉద్దేశించి ప్రసంగించారు. చట్టసభల్లో బి.సి వాటా పోరాటం న్యాయమైందని వాటా సాధించేవరకు అండగా ఉంటామని వారు అన్నారు.

### పాదయాత్ర మహిళలకు ఘన సన్మానం

ఎనిమిదవ రోజు ఘట్కేసర్‌కు చేరుకున్న పాదయాత్ర బృందానికి స్థానిక సామాజిక సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద పూలమాలలు వేసి సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చట్టసభల్లో వాటా కోసం పాదయాత్ర చేస్తున్న మహిళా నాయకులు వెలుగు వనిత, పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ పటేల్, సూరారపు రమారెడ్డి, గడిపె విమల, సింగారపు అరుణ, వెలుగు వెన్నెల లను ఘనంగా సన్మానించారు. మీరు చేస్తున్న పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని అలాంటి యాత్రకు సామాజిక సంఘాల మద్దతు ఎప్పటికీ ఉంటుందని వారన్నారు.సకల సామాజిక రంగాల్లో మేమంతమందిమో మాకంత వాటా ఉద్యమంలో బాగంగా చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్ర బృందం తొమ్మిదవ రోజు శనివారం భువనగిరి జిల్లా కేంద్రం చేరుకుంది. జాక్ నాయకులు సాయిని నరేందర్, మేకపోతుల నరేందర్, బత్తుల సిద్ధేశ్వర్, ఎర్ర శ్రీహరి, కొంగ నరహరి స్థానిక నాయకులు భువనగిరి శ్రీనివాస్ నేతతో కలిసి బెల్లి లలితక్క సమాధి వద్దకు వెళ్ళి ఆమెకు నివాళి అర్పించారు. భువనగిరి సెంటర్ లోని మహాత్మా జ్యోతరావు పూలే విగ్రహం, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి మాట్లాడారు. సమాజ నిర్మాణం కోసం, తెలంగాణ సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన బి.సి లంటే నేడు ఎవరికి లెక్క లేదని, గత 70 ఏండ్లుగా జనగణన కోసం, సమాన అవకాశాల కోసం బి.సి లు ఎన్నో పోరాటాలు చేస్తున్నా భారతదేశ పాలకులు పట్టించుకోవడం లేదని వారు అన్నారు. బెల్లి లలితక్క, మారోజు వీరన్న, శ్రీకాంతాచారి, సాంబశివుడు, మహాత్మా జ్యోతిరావు పూలే లాంటి వీరుల స్ఫూర్తితో ఉద్యమించి చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తామని అన్నారు. చట్టసభల్లో వాటా సాధన కోసం 162 కిలోమీటర్ల దూరం పాదయాత్ర పూర్తి చేసి భువనగిరి చేరుకున్నామని, చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ప్రజాస్వామ్యంలో అత్యున్నత పోరాట రూపమైన పాదయాత్రను ఎంచుకున్నామని అన్నారు. మొదటి దఫా పాదయాత్ర మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరిగోన్ పల్లి గ్రామం వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ ప్రారంభమై కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, శ్రీకాంతచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మల ప్రాంతాలను సందర్శిస్తూ మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఖిలాషాపూర్ లో ఈనెల 20 న ముగుస్తుందని వారు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశ రాజధాని ఢిల్లీ వరకు బి.సి దండయాత్ర కొనసాగుతుందని అన్నారు. గత తొమ్మిది రోజులుగా ఎండలను కూడా లెక్కచేయకుండా మహిళలు సైతం ఈ పాదయాత్రలో కొనసాగడం గొప్ప విషయం. చట్టసభల్లో బి.సి వాటా కోసం జరిగే ఈ పాదయాత్రలో మేధావులు, బుద్ధిజీవులు, మహిళలు, విద్యార్థులు, యువత, కార్మికులు, కర్షకులు పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఒబిసి జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, నాయకులు బిక్షపతి, సింగారపు అరుణ, విమల, విశ్వపథి, చెన్న శ్రావణ్ కుమార్, రామ్ ప్రసాద్, ఎర్రమల్ల శ్రీను, బుచ్చిబాబు, బాలస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, అజయ్ పటేల్, సుదర్శన్, మహేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరలు పాదయాత్ర బృందంలో ఉన్నారు.

## మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కలిసిన రాహత్ పర్వీన్

**హనుమకొండ జిల్లా స్టాపర్, మార్చి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా దీపక్ జాన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో ని వారి నివాసం లో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రాహత్ పర్వీన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కాంటెస్ట్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి మహమ్మద్ ఖాజా పాషా గ్రేటర్ వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, మొహమ్మద్ జమీరుద్దీన్ డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్, హనుమకొండ, వరంగల్‌లి11వ డివిజన్ ఉన్నారు.



## జాతీయ జెండా పథక ఆవిష్కరణ



**గంగాధర,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి రామడుగు మండలం గోపాల్రావుపేట గ్రామంలో నేచర్ యూత్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 56 అడుగుల ఎత్తు జాతీయ జెండా పతాక ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**గంగాధర,మార్చి 9, (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ఖమ్మం, మార్చి 09(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** 1985..85 టీటీసీ బ్యాచ్ మేట్స్ ఆత్మీయ సమ్మేళనం ( 40 సంల తర్వాత ) స్థానిక మినర్వ హోటల్ నందు జరిగింది . పూర్వ విద్యార్థిలు అందరూ ఆప్యాయత అనురాగలను పంచుకుని ఆనందించారు . ప్రతి ఏటా ఫిబ్రవరి లో అందరూ కలసి సమావేశం ఏర్పాటు చేసుకోవాలనుకున్నారు .ఈ కార్యక్రమంలో రాకం శ్యామ్ బాబు , కత్తి నెహ్రూ , రవీందర్ రెడ్డి , టీపీటీఫ్ సెక్రటరీ నాగిరెడ్డి , సీతారామారావు , భారతి, ఆశ్రీఫ్ ఉన్నిసా బేగం , విమల లు పాల్గొన్నారు.

## గుంటు మల్లేశ్వర ఆలయంను దర్శించుకున్న మల్లు నందిని



**ఖమ్మం,మార్చి 09(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరం ట్రంకు రోడ్డు లోని శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ అయినా మల్లు నందిని దర్శిదర్శించుకుని,అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ , ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం బాల గంగాధర్ తిలక్ మాడిశెట్టి మదన్మోహన్ పుచ్చకాయల వీర భద్రం శ్రీనివాస్ రెడ్డి. శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య దొబ్బల సౌజన్య బుల్లెట్ బాబు వద్దే నారాయణ దేవేందర్ బాణాల లక్ష్మణ్ ఎస్కే రజ్జి టెంపుల్ ఈవో కోటేశ్వరరావు ఆలయ అర్చకులు మరియు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## దామోదర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంపల్లి ఉదయ్ కాంత్



**హైదరాబాద్, మార్చి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** దామోదర్ రెడ్డి కి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ రెండు తెలుగు రాష్ట్రాలకి కోఆర్డినేటర్‌గా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన సందర్భంగా దామోదర్ రెడ్డిని కాంపల్లి ఉదయ్ కాంత్ లీగల్ సెల్ , హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్‌కలిసిశుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది.

## అమిత్‌షా విజయ సంకల్పన మహా సమ్మేళనం విజయవంతం చేయండి



**తొర్రూరు,మార్చి 9(పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం రోజున బిజెపి పార్టీ కార్యాలయంలో తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అధ్యక్షతన పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆపై కార్యకర్తల విజయ సంకల్పన మహా సమ్మేళన సమావేశం ఏర్పాటు చేశారు. పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్యఅతిథిగా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ లక్ష్యంతో ఈనెల 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తల విజయ సంకల్పయాత్ర మహా సమ్మేళన ఏర్పాటు చేశారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు.. మూడోసారి ప్రధానమంత్రి మోడీ ఎన్నిక కావడం ఖాయమని అన్నారు.మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు వంట గ్యాస్ వంద రూపాయలు తగ్గించి మహిళలకు మోడీ కానుకగా వంటగ్యాసును అందజేస్తున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేసి అఖండ విజయం సాధించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ కమిటీ అధ్యక్షులు, వివిధ మోర్చాల బాధ్యులు అలిశెర రవిబాబు, రచ్చ కుమార్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, సందీప్, జగదీష్ ,నాగేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీరాజ్ మిని స్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలను వెంటనే నేరుగా నిర్వహించాలి

**- రాష్ట్ర అధ్యక్షులు నవల్గ సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆకుల నందకుమార్‌ను కలిసిన సంఘం నాయకులు**



**ఖమ్మం, మార్చి 09(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర నవల్గ సత్యనారాయణ రెడ్డిని హైదరాబాద్ వారి స్వగృహం లో , ప్రధాన కార్యదర్శి శ్రీ ఆకుల నందకుమార్ ను వికారాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో కలిసి శివరాత్రి శుభాకాంక్షలు ఆ సంఘ నాయకులు తెలియజేశారు . అదేవిధంగా ఖమ్మం జిల్లా సంఘ ఎన్నికలపై చర్చించారు అని నాయకులు తెలిపారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాసంఘ ఎన్నికలను వెంటనే నేరుగా నిర్వహించాలని వినతి పత్రం సమర్పించారు . వారు దీనిపై వివరణ ఇస్తూ 2022 వ సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ లో జరిగిన రాష్ట్ర ఈసీ సమావేశంలో అన్ని జిల్లా యూనిట్ ఎన్నికలను నేరుగా నిర్వహించుటకు తీర్మానించడం అయిందని, కావున ఇకముందు అన్ని జిల్లాలలో జిల్లా ఎన్నికలను నేరుగా జరుపుకోవాలని సూచించారు . ఇప్పటికే ఈ విషయాన్ని అన్ని జిల్లాల కన్వీనర్లకు , కో–కన్వీనర్లకు తెలియజేశామని చెప్పారు . ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘనాయకులు వై.శ్రీకాంత్ రెడ్డి , ఖమ్మం జిల్లా సంఘ నాయకులు యం.వి.కె.యస్ ప్రసాద్ , భాగం వేణు , జీవన్ రెడ్డి , పాపారావు , రజని , ఆదిత్య , ప్రవీణ్ , సీతారాములు , ఎస్వి.శాస్త్రి , ఆసిఫ్ , బద్ధి వెంకటేశ్వర్లు, గాదె శ్రీనివాస్ , చందన్, కొండా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి జిల్లా, ఓదెల మార్చి 9(పీసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి నూతన కార్యవర్గం సన్మానం చేసి గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంల కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు ఒక్క గింజ కూడా తరుగు తీయకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు, భారతదేశంలోని అతి గొప్పదైన సొసైటీ మన కరీంనగర్ జిల్లా ది అని అన్నారు, అలాంటి స్థాయికి పోత్కపల్లి సొసైటీని నెంబర్ వన్ గా తీసుకురావాలన్నారు. ప్రతి రైతుకు కొనుగోలు జరిగిన తర్వాత ట్రక్ షీట్ ఇచ్చేలా చూస్తామన్నారు, పోత్కపల్లి గ్రామానికి 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి అందించామని, అభివృద్ధి పనులు ఇంకేమైనా మిగిలి ఉంటే మరికొన్ని నెలల్లో అభివృద్ధి జరిగేలా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణ, ఎంపిఓ వాహిద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ఆళ్ల సుమన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సదయ్య, డైరెక్టర్లు కట్కూరి కవిత రెడ్డి, కాంతాల సమిరెడ్డి, కోట విజయ్ రెడ్డి, కొట్టే దేవేందర్, గుగులోతు పర్ష నాయక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవ సభను జయప్రదం చేసుకుందాం

**- సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ - 10న సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం వేడుకలు - మహిళామణులందరికీ ఆహ్వానం**



**ములుగు జిల్లా,మార్చి 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ , ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్ ప్రక్కన గ్రౌండ్ యందు ఉదయం 10:30గ.లకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్,ఫౌండేషన్ చైర్మన్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ తెలిపారు మహిళల సాధికారిత చట్టాలపై అవగాహన స్వయం సహాయక రంగాలలో రాణించడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు సాంకృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తస్లీమా పేర్కొన్నారు మహిళా దినోత్సవ కార్యక్రమానికి మహిళా మణులందరూ ఆహ్వానితులేనని ఆమె అన్నారు దీనికి మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని తస్లీమా పిలుపునిచ్చారు.

## ఆత్మకూరు బిజెపి మండల అధ్యక్షులుగా బలవంతుల రాజు ఏకగ్రీవ ఎన్నిక



**ఆత్మకూర్, మార్చి9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూర్ బిజెపి మండల అధ్యక్షులుగా బలవంతుల రాజును ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీని బలోపత్రానికి కృషి చేస్తానన్నారు. నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. నా ఎన్నికకు సహకరించిన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మకు, మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసరువిజేందర్ రెడ్డి, పరకాల కంటెండెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావుకు, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## వరంగల్ ఎంపీ టికెట్ దొమ్మటి సాంబయ్యకే ఇవ్వాలి

**- భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం**

**- పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్ మాదాసి శ్రీధర్**



**ఆత్మకూర్, మార్చి 9 (పిసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన కృషివలుడు దొమ్మటి సాంబయ్య కే వరంగల్ ఎంపీ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్, కేయూ జేఏసీ నాయకులు మాదాసి శ్రీధర్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషిచేసి ఎమ్మెల్యేల గెలుపు కోసం కీలక పాత్ర పోషించిన వ్యక్తి దొమ్మటి సాంబయ్య అని అన్నారు. గత 10 సంవత్సరాల నుంచి పార్టీ కోసం ఏలాంటి పదవులు లేకున్నా కూడా గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీ కోసం అన్ని వదులుకొని పనిచేసిన దొమ్మటి సాంబయ్య కే వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని, ప్రభుత్వాన్ని కోరారు. దొమ్మటి సాంబయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకొని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని అన్నారు. ఏ సమావేశంలో నియోజకవర్గ యూత్ కార్యదర్శి పోలేపాక వినోద్,అక్కంపేట యూత్ అధ్యక్షులు సిలువేరు రాజు, మండల యూత్ నాయకులు మాదాసి అనిల్ కుమార్,వార్డు సభ్యులు సిలువేరు ప్రసంగి,యూత్ నాయకులు మంద ప్రవీణ్, సీనియర్ సిలువేరు రవి,స్వామి,మొండయ్య, సారయ్య,ఎలీషా,సదానందం,మల్లేష్,రవి,ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఅంబులెన్స్‌ను ప్రారంభించిన ఎంపీ బండి సంజయ్ కుమార్



**రామడుగు, మార్చి 9 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన అంబులెన్స్ ను ప్రారంభించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్. మండలంలోని తిర్మలాపూర్, శ్రీరాములపల్లి, రామడుగు, షానగర్ గ్రామాలలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, బండ తిరుపతి రెడ్డి, తిర్మలాపూర్ ఎంపిటిసి మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు కళ్లెం శివ, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మకంటి భాస్కర్ చారి, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు చిరంజీవి, రేండ్ల తిరుపతి, సిరిపురం శంకర్, ఎగుర్ల రవి, ఎపురి పర్శరం, సత్తు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫాతిమా మాత మహోత్సవ వేడుకలు

**హనుమకొండ జిల్లా స్టాపర్,మార్చి 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కాజీపేట ఫాతిమా బృహద్దేవాలయం ఫాతిమా నగర్‌లోని ఫాతిమా మాత మహోత్సవ వేడుకలు ఈ నెల 11,12, 13వ తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు మహా పూజ్య డాక్టర్ ఉడుముల బాల తెలిపారు. శనివారం కాజీపేట లోని మీడియా పాయింట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా పూజ్య డాక్టర్ ఉడుముల బాల, ఓరుగల్లు పీట కాపరి పూజ్య మర్రెడ్డి మాట్లాడుతూ.. తిరునాళ్ల లో భాగంగా 11వ తేదీన రజిత, స్వర్ణ జూబిలి వేడుకలు, దంపతుల వాగ్దానాల నూత్నికరుణ, 12వ తేదీన ఉదయం నుండి సాయంత్రం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, స్వస్థత ప్రార్థనలు, 13న ముఖ్య అతిథులు అగ్ర పీఠాధిపతులు కార్డివల్ పూల ఆంథోనీ వారిచే స్వస్థత ప్రార్థనలు, దివ్య పూజ కార్యక్రమాలు ఉంటాయని, ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో 'ఫాతిమా మాత మహోత్సవం" పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఫాతిమా కేథడ్రల్ విచారణ గురువు పూజ్య అను కిరణ్, బిషప్ కార్యదర్శి, మీడియా ఇన్చార్జి దయాసాగర్, ఫాతిమా కేథడ్రల్ ప్రెసిడెంట్ జెరోం, ఫాదర్స్ బాల్త, సురేందర్, కరుణాకర్, రాజ మోహన్ రావు, మదియాస్ రెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని కలిసిన సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నేతలు



**హనుమకొండ జిల్లా స్టాపర్, మార్చి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట రైల్వే ట్రేడ్ యూనియన్ నేతలు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ జి.ప్రభురాజ్, అడిషనల్ డివిజనల్ సెక్రటరీ కే. మురళీకృష్ణ, స్థానిక సంఘ్ నేతలు శనివారం హన్మకొండలోని ప్రజా భవన్ లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాజీపేటలో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే (సెలబ్రేషన్స్) ఉత్సవాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రైల్వే సమస్యలపై, అభివృద్ధిపై, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయి సంఘ్ సి.డబ్ల్యూ.సి. సభ్యులు వెంకటనారాయణ, నాగరత్నం, సెక్రటరీలు ముస్తాక్ హుస్సేన్, జగదీశ్వర్ రావు, అభిలాష్, టి.బల్వీందర్ సింగ్, చైర్మన్లు నర్సింగ్ రావు, మాధవరావు, కే. రవి, కోటేశ్వరరావు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**చిట్యాల, మార్చి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం చిట్యాల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. చిట్యాల మండలంలోని.జూకల్ గ్రామంలో మహిళా సమైక్య భవనము. జడలు పేట గ్రామంలో మహిళా సమైక్య భవనము. వెంచరామి గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నూతన గ్రామపంచాయతీ. అందుకు తండ.గ్రామంలో నూతన గ్రామపంచాయతీ. సిసి రోడ్లు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు గత ప్రభుత్వంలో చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మాజీ జెడ్పిటిసిలు సమ్మయ్య. కాట్రేవుల సాయిలు లతోపాటు పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి నుండి 500 మంది కాంగ్రెస్‌లో చేరిక



**పరకాల, మార్చి 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి ,టీఆర్ఎస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలు పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. వారు మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుంది అనే సంకల్పంతోనే వివిధ పార్టీల నుండి నాయకులు చేరడం చాలా అభినందనీయమని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ మంచి ప్రాధాన్యతతో పాటు మంచి పదవులు వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. గత టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ వలన రాష్ట్రం దరిద్రంగా మారిందని ఈ దరిద్రాన్ని తొలగించి మంచి స్వపరిపాలన అందించేందుకు అందుకు దీటైన వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. నాయకులు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, దేవేందర్ రెడ్డి ,దేవేందర్ గౌడ్, శ్రీనివాస్, సోద రామకృష్ణ , బొచ్చు అనంత్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సభలో మహిళల గొంతు వినిపించాలి

**- సామాజిక న్యాయం పాటించాలి - దళిత రైట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లా అధ్యక్షులు మొకినపల్లి జ్ఞానసాగర్**



**హనుమకొండ, మార్చి9 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ అత్యున్నత పార్లమెంట్ లో మహిళలకు ప్రాధాన్యత నివ్వాలని మహిళా బిల్లు ప్రవేశ పెట్టిన సంగతి అందరికి తెలిసిందే మహిళా హక్కుల మహిళా సాధకారత గురించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సమావేశాలు నిర్వహించి మహిళలను పొగిడారు. కాని దళిత బహుజన మహిళలకు చట్ట సభ లలో నికి పంపించడానికి తెరవెనుక ఎన్నో కుట్రలు కుతంత్రాలు అధికారం లో ఉన్న వారు పన్నడం బాధాకరం. వరంగల్ నుండి విద్యా వంతురాలు సమాజ సేవకురాలు ప్రజా స్వామ్యం గురించి మహిళా హక్కుల గురించి పోరాటం చేస్తున్న మహిళలకు టికెట్ రాకుండా అడ్డుకుంటున్న చంద్రబాబు వారసులు పై దళిత రైట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లా అధ్యక్షులు జ్ఞాన సాగర్ మండి పడుతున్నారు. గతంలో ఎన్నోసార్లు టికెట్ ఇస్తే కనీసం పార్టీ గెలుపుకోసం తనగెలుపుకోసం కృషి చేయని జాతీయ పార్టీ నాకు టికెట్ ఇచ్చింది. అని చందాల దందాలో మునిగి తేలిన వారికి టికెట్ ప్రకటించడం వెనుక చంద్ర బాబు మోడీ మాటలకు ప్రభుత్వ పెద్దలు తలవంచి తన శక్తిని ఆయుధాన్ని బీజేపీ కి అందించడం గా ప్రజలు బావిస్తున్నారు. అని ప్రజలు ఇచ్చిన శక్తితో ప్రజా స్వామ్యం కాపాడాలి మోడీకి బానిసగా మారి ప్రజలను బానిసలు చేయవద్దు. అని జ్ఞాన సాగర్ ప్రభుత్వ పెద్దలను కోరారు. 17 పార్లమెంట్ స్థానాలలో సామాజిక న్యాయం పాటించాలి. ఒకే సామాజిక వర్గానికి ఎక్కువ సీట్లు కేటాయించడమానుకోవాలివరంగల్ దళిత మహిళ భారతికి టికెట్ కేటాయించాలని జ్ఞాన సాగర్ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి బక్కాజడ్సన్ మేనిఫెస్టో విడుదల

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని జడ్సన్ విజ్ఞప్తి**



**ఖమ్మం, మార్చి 09(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీని బలపరుస్తున్న ఎమ్మెల్సీ ఎ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి బక్కాజడ్సన్ తన మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి తెలంగాణలో రాజకీయపార్టీలు సిండికేట్గా మారాయని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తన మ్యానిఫెస్టో రూపొందించామని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంగవైకల్యం తనకు ఉన్నప్పటికి ప్రజలకు సేవాచేయాలన్నా దృఢసంకల్పంతో ప్రజల పక్షాన వినిపించే గొంతుకగా తనను అత్యధిక మెజార్టీతో మొదటి పాదాన్యత ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. నానాటికి రాజకీయ కలుషిత పెరిగి పోతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి విద్య ఉద్యోగ అవకాశాలు సామాజిక భద్రత పేదవాడికి అవసరమైన కూడు, గూడు నీడ వంటి సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికి వాటిని విస్మరించుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పట్టభద్రుల ఆకాంక్షకు అనుగుణంగా చీకటిపై తను నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నారని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తనను రూపొందించిన మ్యానిఫెస్టో ప్రజలకు ఆమోద యోగ్యంగా ఆకర్షణగా ప్రజ సమస్యల పరిష్కారం దిశగా ఉన్నాయన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్టీఐ కార్యకర్త కోయిని వెంకన్న, సామాజిక కార్యకర్తలు జ .రామనాథము, సుమన్, ఐఎన్ టియుసి మెడికల్ వింగు నాయకులు కెవిరామారావు, సామాజిక కార్యకర్తలు బి. రాము, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం శ్రామికుడు..... ప్రజా సేవకుడు అతనే ప్రజా నాయకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో...**





**గీసుగొండ, మార్చి 09 (పీసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండ గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మరణించిన గుండాల.స్వామి కుటుంబాన్ని పరామర్శించి, ఇటీవల అనారోగ్యం కారణాలవల్ల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉండి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నల్ల. సరోజన కుటుంబాన్ని పరామర్శించి రెండు కుటుంబాలకు మనోధైర్యాన్ని నింపి రెండు కుటుంబాలకు 5000 రూ చొప్పున ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం. బాలకిషోర్ రెడ్డి ఇట్టి ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ మండల నాయకుడు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము. శ్రీకాంత్ కందికొండ. రాజు మాదాసి. రాంబాబు గాడిదల. కొమురయ్య మర్రి. ఎల్లయ్య లంబాడి. మహేందర్ ఎంబడి. రాజమౌళి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలకు తూట్లు పొడుస్తోంది

**- కాంగ్రెస్ బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి మోసపోకండి**

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**రామడుగు,మార్చి 09 (పీసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో కొనసాగుతున్న ప్రజాహిత యాత్రపార్లమెంట్ ఎన్నికల అనంతరం కేంద్రంలో మళ్లీ ఏర్పడబోయేది బీజేపీ ప్రభుత్వమే. అన్ని సర్వేలు ఇదే చెబుతున్నయ్. అట్లాంటప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ఎంపీలను గెలిపిస్తే అప్పుల్లో తెలంగాణను ఆదుకోవాలంటే నిధులు ఎక్కడి నుండి తీసుకొస్తారు? పాకిస్తాన్, బంగ్లాదేశ్ పోయి నిధులు తీసుకొస్తారా?"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణలోనూ బీజేపీ ఎంపీలను గెలిపిస్తే కేంద్రాన్ని ఒప్పించి అత్యధిక నిధులు తెలంగాణకు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజాహిత యాత్రలో భాగంగా చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలం శ్రీరాములపల్లెలో ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూరాముడి గుడి కడుతారని ఎప్పుడైనా అనుకున్నారా? రాముడు గుడి గురించి తరతరాలు చెప్పుకుంటారు.రాముడి గుడి కట్టిన మోదీ కి ఓటు వేయాలా? వద్దా? మీకోసం మేము శోభక్క కొట్లాడినం. మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు. నాపై 100 కేసులు ఉన్నాయిమీ కోసం 1600 కి.మిం తిరిగినా.. మా బతుకులు ఆగం చేసుకున్నాం. మీరు మాత్రం కాంగ్రెస్ ఓటేశారు.చొప్పదండి ఉపాధి హామీ పనుల కోసం 167కోట్ల 47 లక్షలు..రోడ్ల మెటీరియల్ కోసం 72 కొట్ల్ 91 లక్షలు ..చెట్ల పెంపకం కోసం 88 కోట్ల 52 లక్షలు కేంద్రం ఇచ్చింది. రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు? మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు ఎందుకు అక్క అన్ని పనుల కోసం మోదీ నిధులు ఇచ్చారు అంటారు.ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు. ఈ సారి అలా చేయకండి దయచేసి. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటివరకు హామీలు పూర్తి కాలేదు. గ్యాస్ కనెక్షన్ మహిళల పేరు మీద ఉంటేనే హామీలు ఢిల్లీలో మళ్ళీ వచ్చేది మోదీ గారు. కాంగ్రెస్ వాళ్ళకి ఓటేస్తే ప్రయోజనం ఉండదు. పంట నష్టపోయిన రైతులకు లక్ష రూపాయలు ఇస్తామని అన్నారు. ఒక్క రూపాయి ఇవ్వలేదు మహిళా దినోత్సవం సందర్భంగా మోదీ గారు గ్యాస్ మీద 100 రూ.లు తగ్గించారు.రైతులకు సబ్సిడీల ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎకరానికి 15 వేల వరకు సహాయం చేస్తున్నారు. నరేంద్ర మోడీ ప్రధాని కాకుంటే రేషన్, సబ్సిడీలు ఆగిపోతాయి.దయచేసి ఆలోచించండి ఎన్నికలు వస్తున్నాయి.మీరు నాకు ఓటేసి గెలిపిస్తే నేను వెళ్లి మోదీకి ఓటేస్తా. జీతాలు ఇచ్చే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎలా అమలు చేస్తుంది. ప్రధాని అభ్యర్థి లేని కాంగ్రెస్‌కి ఓటు వేసిన ప్రయోజనం లేదు అన్నారు.మండల బిజెపి నాయకులు విద్యాసాగర్ మేకల ప్రభాకర్ యాదవ్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బండి సంజయ్ చేయుచున్న ప్రజాహిత యాత్రలో మండల ఆర్యవైశ్య సోదరులు



**గంగాధర,మార్చి 09(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలోని ప్రజాహిత యాత్రలో భాగంగా బండి సంజయ్‌కి గంగాధర మండల ఆర్యవైశ్య సోదరు లు మర్యాదపూర్వకంగా సన్మానం చేసి వైశ్య కమ్యూనిటీ హాల్ కొరకు వినతి పత్రం అందజేసినారు ఇట్టి కార్యక్రమానికి రేగురి కరుణాకర్,తంశెట్టి శ్రీనివాస్,విశ్వనాథం రమేష్, మంచాల శ్రీని వాస్,చిలివేణి మనోహర్, చిలువేని సతీష్ , బొడ్ల ప్రవీణ్, బొడ్ల లక్ష్మీకాంతం, చుక్కారపువెంకటేశం,కొత్త మహేష్,శివరాత్రి నరేం దర్, రవి కంటి శ్రీనివాస్, చిలువేని శ్రీనివాస్, బొల్లం అనిల్. గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులందరూ పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ని ఆవిష్కరించిన పరకాల ఎమ్మెల్యే



**పరకాల, మార్చు 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా పరకాల మండలంలో తెలంగాణా కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ 2024 ని పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గౌడ కులస్తులకు ఎల్ల వేళలు సహకారం గా ఉంటానని హామీ ఇచ్చారు. పరకాల మండలం టీఎస్ కల్లు గీత కార్మిక సంఘం మండల అద్యక్షులు మార్క రామన్న గౌడ్ ,గౌరవ అద్యక్షులు బుర్ర రాజమౌళి గౌడ్, ఉపాద్యక్షులు పోశాల రమేష్ గౌడ్,కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్ , సోషల్ మీడియా పులి రాజు గౌడ్, సినీయర్ నాయకులు బుజ్జన్న గౌడ్, మొగిలిగౌడ్, కేదారి గౌడ్, గౌడ సబ్యులు కార్యక్రమములో పాల్గొన్నారు.

# బుడగజంగ కాలనీలో బోర్ వేయడానికి ఎంపీ బండి సంజయ్ భూమి పూజ




**రామడుగు,మార్చు 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో ఎంపీ నిధులతో1,90,000తో ముదిరాజ్ సంఘం భవనంలో 1,90,000 నిధులతో బుడగ జంగం కాలనీలో బోర్ వేయడానికి భూమి పూజ చేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామడుగు మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి బిజెపి మండల చేనేత అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ పురెళ్ళ శ్రీకాంత్ గౌడ్ శక్తి కేంద్రం ఇంచార్జ సీనియర్ నాయకులు రామ్ లక్ష్మణ్ బుజ్జ తిరుపతి బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్టా రవీందర్ మాజీ మండల అధ్యక్షుడు జిట్టవేణి అంజిబాబు వెంకటేశం మాదమ్ ఎల్లయ తదితరులు పాల్గొన్నారు.

# జీరో కరెంటు బిల్లు రానివారు మళ్లీ అప్లై చేసుకోవచ్చు

**- ఏడిఈ. జె.దేవేందర్**


**పరకాల, మార్చి 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ వాసులకి తెలియజేయునది ఏమనగా. గృహలక్ష్మి పథకం కోసం ప్రజాపాలనలో ధరకాస్తు చేసినప్పటికి 200 యూనిట్ల లోపు వాడుకునే వినియోగదారులు మీకు "0" బిల్లు రానట్లయితే, పర కాల మున్సిపల్ ఆఫీసుకి వెళ్లి మీ యొక్కఆధార్ కార్డు,రేషన్ కార్డుప్రజాపాలన దరఖాస్తు రసీదు కరెంటు బిల్లు కొట్టిన చిట్టి. పై నాలుగు పత్రాలతో తిరిగి అప్లై చేసుకోగలరు. ఆదివారం అయినప్పటికీ కౌంటర్లు తెరిచే ఉంటాయి. ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని గృహలక్ష్మి పథకాన్ని పొందగల రనిఏడిఈ. జె.దేవేందర్, ఏఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.



PCW తెలుగు దినపత్రిక

ఆదివారం 10 మార్చి 2024

# సాయిధరమ్ తేజ్ కొత్త అవతారం




మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మరోసారి పేరు మార్చుకున్నాడు. తన తల్లి పేరును కలిపి సాయిదుర్గ తేజ్‌గా కొత్త పేరును ప్రకటించారు. అలాగే తన తల్లి విజయ దుర్గ పేరుతో నూతనంగా ప్రారంభించిన ప్రొడక్షన్ హౌస్‌కు లోగోను కూడా విడుదల చేశారు. ఈ మేరకు మేనమామలు చిరంజీవి, నాగబాబు, పవన్ కల్యాణ్ ఆశీస్సులు తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు తేజ్.'నా మాతృమూర్తి విజయదుర్గగారికి చిన్న బహుమతిగా ఆమె పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించాను. మా మావయ్యలు చిరంజీవిగారు, నాగబాబు, అలాగే నా గురువు పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో పాటు నా కెరీర్ బిగినింగ్‌లో ఎంతో సహకరించిన నా నిర్మాత దిల్‌రాజుగారి సపోర్ట్‌తో నా జీవితంలో ఇదో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభం. నా మిత్రులు నవీన్ విజయ్‌కృష్ణ, హర్షిత్ శ్రీలతో కలిసి చేసిన 'సత్య' షార్ట్ ఫిల్మ్‌తో అసోసియేట్ కావడం ఆనందంగా ఉందని ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఇక పేరు మార్పుపై మాట్లాడుతూ... తన తల్లి ఎప్పుడూ తనతో ఉన్నట్లుందనే ఉద్దేశంతో అలా చేసినట్లు పేర్కొన్నారు. నిర్మాణ సంస్థను నెలకొల్పాలనే కోరిక ఇన్నాళ్లకు నెరవేరిందని, దానికి విజయ దుర్గ ప్రొడక్షన్స్ పేరు పెట్టానన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'సత్య' ప్రెస్ మీట్ వేదికగా ఆ సంగతి చెప్పారు.తన కొత్త సినిమా 'గాంజా శంకర్' ఆగిపోయిందనే విషయంపై విలేకరి స్పందన కోరగా.. ఓ వెబ్‌సైట్‌లో ఆ సినిమా నిలిచిపోయిందనే ఆర్టికల్ చదివానని, ఆ తర్వాత అప్‌డేట్ గురించి తనకు తెలియదని సాయి తేజ్ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఆ సైట్ రాసిన వార్త వల్లే ఆ విషయం తనకు తెలిసిందన్నారు. రామ్ చరణ్‌తో కలిసి నటించే అవకాశం ఉందా? అనే ప్రశ్నకు ఇలా బదులిచ్చారు. 'నాగబాబు, పవన్ కల్యాణ్ మావయ్యలతో కలిసి నటించా. తర్వాత చిరంజీవి మామయ్యతో కలిసి తెరను పంచుకోవాలనేది లక్ష్యం. ఆ డ్రీమ్ పూర్తయ్యాక మా ఫ్యామిలీలోని ఇతర హీరోలతో కలిసి నటిస్తా' అని అన్నారు. సాయి ధరమ్, కలర్స్ స్వాతి ప్రధాన పాత్రల్లో నటించిన లఘు చిత్రమే 'సత్య'. నవీన్ విజయ్ కృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ మ్యూజికల్ షార్ట్ ఫిల్మ్ పలు అంతర్జాతీయ అవార్డులు అందుకుంది. ఇటీవల నిర్వహించిన టౌలౌజ్ షార్ట్స్ ఫెస్ట్ (ఫ్రాన్స్)లో ప్రదర్శితమై, ఎనిమిది అవార్డులు, ఒనిరోస్ ఫిల్మ్ అవార్డ్స్‌లో రెండు పురస్కారాలు కైవసం చేసుకుంది. ఇంతవరకు నటుడిగా తెరపై వైవిధ్యభరితమైన పాత్రలతో అలరించిన ఆయన.. ఇప్పుడు చిత్ర నిర్మాతగానూ మారుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అభిమానుల తో పంచుకున్నారు. మామయ్యల ఆశీస్సులతో ఇది సాధ్యమైందంటూ పోస్ట్ పెట్టారు. కొత్త ప్రొడక్షన్ హౌస్‌కు 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే పేరు పెట్టినట్లు తెలిపారు. 'నాకెంతో ఇష్టమైన మా అమ్మ పేరు మీద.. ఆవిడకు నేనిచ్చే బహుమతిగా నిర్మాణ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

# విడాకుల వార్తలకు నయన్ చెక్



విఘ్నేశ్ శివన్, నయనతార విడిపోతున్నట్లు కొంతకాలంగా కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజాగా నయన తార భర్తను ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేయడం.. మళ్లీ కొంతసేపటికి ఫాలో చేయడం. 'నేను సర్వం కోల్పోయాను' అని పోస్ట్ పెట్టడం. మళ్లీ దాన్ని డిలీట్ చేయడం.. ఇవన్నీ ఆ వార్తలకు మరింత బలాన్ని చేకూర్చాయి. అయితే వీరు ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు. కవల పిల్లలతో కలిసి వెకేషన్‌కు ఫారిన్ టూర్ వెళ్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. అలాగే, నయనతార ఫొటోలను షేర్ చేసిన విఘ్నేశ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దీనికి ఆమె రిప్లై ఇస్తూ.. 'నన్ను ఇంత గొప్ప మహిళగా మార్చినందుకు ధన్యవాదాలు' అంటూ హార్ట్ ఎమోజీలు పెట్టారు. ఫారిన్‌లో ఎంజాయ్ చేస్తోన్న వీడియోలను ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ప్రస్తుతం అవి ఎక్స్‌లో వైరల్ అవుతున్నాయి. దీంతో విడాకుల రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడినట్లైంది. ఇప్పటి వరకు తెలుగు, తమిళ భాషల్లో సత్తా చాటిన నయనతార గతేడాది 'జవాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. షారుక్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అద్భుతంగా నటించారు. భారీ విజయాన్ని సాధించిన ఈ చిత్రం రూ.1000కోట్లకు పైగా వసూళ్లు చేసింది. ప్రస్తుతం 'టెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్దార్థ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్. శశికాంత్ తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న చిత్రంలో కుముద అనే పాత్రలో కనిపించనున్నారు.

# విడుదలకు సిద్ధంగా సీతారాం సిత్రాలు

లక్ష్మణ్, భ్రమరాంబిక, కిశోరి దాత్రక్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'సీతారాం సిత్రాలు'. డి.నాగ శశిధర్ రెడ్డి దర్శకుడు. రైజింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ మూవీ కాన్సెప్ట్ ట్రైలర్‌ను విడుదల చేశారు. పెళ్లి వీసీఆర్ క్యాసెట్స్ ఎడిటింగ్ నేపథ్యంలో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ ఇదని ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. ట్రైలర్ రిలీజ్ చేసిన మారుతి మాట్లాడుతూ 'కొత్త తరహా కాన్సెప్ట్ ఉన్న సినిమాలు ఎప్పుడూ ప్రేక్షకాదరణను పొందుతాయి. ఇందులో ఆ కొత్తదనం కనిపిస్తోంది. టైటిల్, ట్రైలర్ బాగున్నాయి. సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తయిన ఈ మూవీ త్వరలో విడుదల కానుంది.



# పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న భీమా


## - ప్రేక్షకుల ఆదరణ మరువలేనిదన్న గోపీచంద్



గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు, ÷ట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది. కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.

# సస్పెన్స్ ,థ్రిల్లర్ మూవీలో ఎస్తర్

ఎస్తర్ 'మాయ' సినిమాలో కథానాయకురాలిగా నటించింది. ఈ సినిమా వచ్చే వారం మార్చి 15న విడుదలవుతోంది. రమేష్ నాని ఈ సినిమాకి దర్శకుడు, కాగా రాజేష్ నిర్మాత. ఒక సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు లంచ్ టైములో ఈ కథ వచ్చి దర్శకుడు రమేష్ నాని చెప్పారని, వెంటనే నచ్చి ఒకే చేసానని ఎస్తర్ చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తూ వుంటాయని, అందరూ చూడాల్సిన సినిమా అని ఎస్తర్ చెప్పారు. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అని చెపుతోంది ఎస్తర్. అయితే ఆ రెండు ఎలెమెంట్స్ కాకుండా, ఈ సినిమాలో భావోద్వేగాలకు పెద్దపీట వేశారని చెపుతోంది. ఈ సినిమాకి పనిచేసిన దర్శకుడు, నిర్మాత, ఎడిటర్ దగ్గర నుండి చాలామంది కొత్తవారు పనిచేశారని చెప్పింది. ఇలా ఒక కొత్త టీముతో పనిచెయ్యడం తనకి చాలా హ్యాపీగా వుంది అని చెపుతోంది. తాను ఇంతకు ముందు 'డెవిల్' అనే సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ పాత్ర వేశానని, అలాగే ఇంకా కొన్ని సినిమాల్లో కూడా చిన్న పాత్రలు చేశానని, కానీ ఈ సినిమాల్లో ప్రధాన పాత్రలో కనపడతాను అని చెపుతోంది. క్యారెక్టర్ పాత్రలో ఎస్తర్ చేసింది, అందుకని ఆమెకి ఇంకా కథానాయిక పాత్రలు రావు అని చాలామంది అనుకునేవాళ్లు. వాళ్ళ ఈ సినిమాలో హర్రర్, థ్రిల్లర్, భావోద్వేగాలుంటాయి. అలాగే ఈ సినిమా ఒక ఫిమేల్ సెంట్రిక్ మూవీ. ఈ సినిమా థీమ్ కొత్తది, ఇది నాకు మంచి పేరు తీసుకు వస్తుంది అని అనుకుంటున్నాను అని చెప్పింది ఎస్తర్. ఎందుకంటే నేను ఈ సినిమాలో చేసిన పాత్ర ఇంతవరకు చెయ్యలేదు, చాలా కొత్తగా కనపడతాను ఇందులో. ఒక పక్క 'మాయ' ప్రచారాలు చేస్తూనే, ఇంకో పక్క కొత్త సినిమాల షూటింగ్ డే అండ్ నైట్ షూట్ చేస్తున్నాను. రెండు మూడు సినిమాలు ఒకేసారి చేస్తున్నాను, షూటింగ్ కూడా ఒక సినిమా పగలు చేస్తే, ఇంకో సినిమా రాత్రి చేస్తున్నాను. మధ్య లో ఎప్పుడైనా టైము దొరికితే 'మాయ' సినిమాకి ప్రచారాలు చేస్తున్నాను అని చెప్పింది ఎస్తర్.



# హాస్యభరితంగా సాగిన ప్రేమలు



మలయాళంలో కేవలం మూడు కోట్ల బడ్జెట్ తో తీసిన 'ప్రేమలు' అనే సినిమా అక్కడ వంద కోట్లు కలెక్టు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్ఎస్ కార్తికేయ తెలుగులో అదే పేరుతో విడుదల చేశారు. దీనికి దర్శకుడు గిరీష్ ఎడి. మలయాళం సినిమా నిర్మాతల్లో ప్రముఖ మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్ కూడా ఉండటం ఆసక్తికరం. యువతని బాగా ఆకర్షించే చిత్రంగా మలయాళంలో నిలిచింది. ఈ సినిమా షూటింగ్ చాలావరకు హైదరాబాదులో జరిగింది, అక్కడ సంచలనం సృష్టించిన సినిమా తెలుగులో విడుదలయి పాజిటివ్‌గా దూసుకెళ్తోంది. సచిన్ (నస్లీన్ కె గఫూర్) కేరళలో ఇంజనీరింగ్ పూర్తి చేస్తాడు, పై చదువులకోసం యూకే వెళ్లాలని అనుకుంటూ ఉంటాడు, అప్లై చేస్తాడు, కానీ వీసా రాదు. ఇంట్లో అమ్మ, నాన్నలు మాట్లాడుకోరు, పోట్లాడుకుంటూ వుంటారు, బేకరీ వ్యాపారం కూడా సచిన్ కి బోర్ కొడుతుంది. తన స్నేహితుడు అమూల్ (సంగీత్ ప్రతాప్) సలహాతో, అతనితో పాటు సచిన్ హైదరాబాదు వచ్చేస్తాడు. ఇక్కడ గేట్ పరీక్షలకి ప్రిపేర్ అవటానికి తర్ఫీదు తీసుకుంటూ ఉంటాడు. ఇక్క రీను (మమిత బైజు) అనే సాఫ్ట్ వేర్ లో పనిచేసే అమ్మాయితో పరిచయం అవుతుంది, ఆమెని ప్రేమిస్తూ ఉంటాడు, కానీ ఆమెతో మాత్రం చెప్పడు. రీను ఆఫీసులో సీనియర్ ఉద్యోగి అయిన ఆది (శ్యామ్ మోహన్) కి రీను అంటే ఇష్టం, ఆమెని ఎలా అయినా ఒప్పించి పెళ్లి చేసుకోవాలని అనుకుంటూ ఉంటాడు. డబ్బులు సరిపోక సచిన్ హైదరాబాదులో ఒక బేకరీలో వుద్యోగంలో చేరతాడు. ఇక ఇక్కడ నుండి సచిన్ తన ప్రేమ వ్యవహారం రీనుకు చెప్పాడా, ఆమె దానికి సమాధానం ఏమని చెప్పింది? రీను ఆఫీసులో తనకి చాలా దగ్గరగా ఉండటం చూసిన ఆది కూడా రీనుకి పెళ్లి గురించి ప్రస్తావిస్తే అతనికి ఏమి సమాధానం చెప్పింది? ఈ ప్రేమ వ్యవహారాల్లో అమూల్, కార్తీక పాత్రలు ఏంటి? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'ప్రేమలు' సినిమా చూడాల్సిందే! యువత, వారిమధ్య నడిచే చిన్న చిన్న ప్రేమకథలు, చిలిపి తగాదాలు, వినోదాత్మక సన్నివేశాలు, సంభాషణలతో ఇప్పుడున్న పరిస్థితికి తగ్గట్టుగా రాస్తే అవి విజయవంతం అవుతాయి అనటంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో వచ్చిన సినిమా 'ప్రేమలు'. ఇది మలయాళంలో సంచలనం సృష్టించింది. దర్శకుడు గిరీష్ ఎడి కేవలం ప్రేక్షకులను బాగా ఎంటర్ టైన్ చెయ్యడం కోసమే ఈ వినోదాత్మకమైన కథని రాసుకొని సినిమాగా చిత్రీకరించినట్టు అర్థం అవుతుంది. పాండెమిక్ వచ్చిన దగ్గరనుండీ మలయాళం సినిమాలను తెలుగు ప్రేక్షకులు విపరీతంగా చూడటం మొదలెట్టారు, అందుకని మలయాళం సినిమా వస్తోంది అంటే తెలుగు ప్రేక్షకులకి కూడా ఆసక్తి పెరిగింది. 'ప్రేమలు' ఒక గొప్ప కథతో తీసిన సినిమా అని చెప్పలేము, కానీ తెలిసిన, చూసిన కథనే ఇప్పుడున్న యువకులు ఎలా ప్రవర్తిస్తారు, మాట్లాడుకుంటారు, వారిమధ్య వచ్చే సంభాషణలు ఇవన్నీ దర్శకుడు చాలా తెలివిగా చూపించాడు. అయితే ప్రతి సన్నివేశం వినోదాత్మకంగా ఉండేట్టు రాసుకున్నాడు. సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగులు ఎలా వుంటారు, సీనియర్స్ ఎలా ప్రవర్తిస్తారు, అవన్నీ బాగా చూపించాడు, దానికితోడు ఇందులో నటీనటులు ఆ పాత్రకి సరిపోయేట్టుగా నటించడం ఈ సినిమా విజయానికి కారణం అని చెప్పొచ్చు. సినిమా చూస్తున్నంత సేపూ నవ్వుతూనే వుంటారు. సినిమా అంతా యువత నేపథ్యంలో తీసి, వాళ్లనే టార్గెట్ చేసినా, అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయొచ్చు. క్లైమాక్స్ ఏమీ గొప్పగా ఉండదు, అందరూ ఊహించినట్టుగానే ఉంటుంది. హైదరాబాదులో ప్రదేశాలను మలయాళం చిత్ర నిర్వాహకులు ఇంత చక్కగా చూపిస్తుంటే, మన తెలుగు వాళ్ళు మనదగ్గరే ఇంత మంచి ప్రదేశాలను పెట్టుకొని చిత్రీకరణ కోసం ఎక్కడెక్కడికో వెళ్లి చెయ్యడం విచారకరం.సంగీతం బాగుంది. చివరగా, 'ప్రేమలు' సినిమా యువత నేపథ్యంలో వచ్చిన కథే అయినా, కుటుంబంతో సహా అందరూ చూడగలిగిన సినిమా. మొదటి నుండి చివరి వరకూ వినోదాత్మకంగా ప్రతి సన్నివేశంలోనూ నవ్వులు పండించే సినిమా ఇది. హాయిగా నవ్వుకోవచ్చు. తెలుగులో మాటలు రాసిన ఆదిత్యకి తెలుగు విజయంలో చాలావరకు క్రెడిట్ వెళుతుంది.